31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 05 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8

## అన్ని వర్గాలకు సమాన అవకాశాలు అందాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 4 :** సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోషల్ జస్టిస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ -2లో

### ధర్మపురి శ్రీలక్ష్మి నర్సింహాస్వామికి

# ఇచ్చిన మాట తప్పిన కేసీఆర్

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి





**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 4 :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన ధర్మపురి శ్రీలక్ష్మి నర్సింహాస్వామి ఆలయ అభివృద్ధికి రూ.500కోట్లు ఇస్తానని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి పట్టణంలోని 1వ వార్డు, 9వ వార్డులలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2018 ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన కేసీఆర్ ధర్మపురి ఆలయ అభివృద్ధికి రూ.500కోట్లు విధుల చేస్తానని మాట తప్పరని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. యాదాద్రి ఆలయాన్ని అభివృద్ధి చేసిన కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం ధర్మపురి ఆలయాన్ని మాత్రం మరిచిపోయారని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో గెలిచిన తాను గడిచిన రెండేళ్ళ ప్రజా ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజా సంక్షేమానికి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే మున్సిపాల్ ఎన్నికల్లో 15వార్డుల్లో మున్సిపాల్ అభ్యర్థులను గెలిపిస్తే గోదావరి పుష్కరాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ధర్మపురి పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే నాలుగు గ్యారంటిలు అమలు చేస్తున్నామని రానున్న రోజుల్లో మిగిలిన రెండు గ్యారంటీలు అమలు చేస్తామని మంత్రి అన్నారు. 10ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రా ఖజానా మాళీ కావడంతో రెండు గ్యారంటీల అమలు ఆలస్యం అవుతుందని మంత్రి అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మిగిలిన రెండు గ్యారంటిలను సైతం అమలు చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలో గడిచిన -2లో

## కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెట్టవద్దు

- అభివృద్ధి అంటే పక్కింటికి కన్నం వేయడమా..?
- ఎమ్మెల్యే డా.సంజయ్ పార్టీ ఫిరాయింపుపై స్పీకర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం
- స్పీకర్ నిర్ణయంతోనైనా ఎమ్మెల్యే డా.సంజయ్ బుద్ధి మార్చుకోవాలి
- మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 4 :** బిఆర్ఎస్ ఎమ్మెల్యే డా.సంజయ్ కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెట్టవద్దని, అభివృద్ధి అంటే పక్కింటికి కన్నం వేయడమా అని, ఎమ్మెల్యే డా.సంజయ్ పార్టీ ఫిరాయింపుపై స్పీకర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, స్పీకర్ నిర్ణయంతోనైనా ఎమ్మెల్యే డా.సంజయ్ బుద్ధి మార్చుకోవాలని, అభివృద్ధి అంటే పక్కింటికి కన్నం వేయడమా అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపు అంశంపై స్పీకర్ ఇప్పటికే స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా ఏ పార్టీలో ఉన్నారో తెలిసిందని వ్యాఖ్యానించారు. చట్టసభలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలన్నారు. మీ ఇంటి వ్యవహారం చక్కబెట్టుకోకుండా కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు -2లో

## పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఐటీ పార్కు

- పట్టణంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నాం..
- ప్రభుత్వంలో ఉన్న పార్టీకి మున్సిపల్ లో గెలిస్తే పట్టణం మరింత అభివృద్ధి జరుగుతుంది..
- మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 4. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రతి మున్సిపాలిటీలో అభివృద్ధి చెందుతుందని అలాగే పెద్దపల్లి లో ఐటి పార్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెళ్ల శ్రీధర్ బాబు అన్నారు.తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గోల్డెన్ తులిప్ బ్యాంకెట్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలిసి పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...బి.ఆర్.ఎస్ హయంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసిన కూడా కాంగ్రెస్ పార్టీ దాన్ని గాడిలో పెట్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకెళు_న్నాం. బి.ఆర్.ఎస్ 10 ఏళ్ల పరిపాలనలో పట్టణాలను, -2లో

### నేను బిఆర్ఎస్ ఎమ్మెల్యేనే...
### -నా ఆరాటం, పోరాటం జగిత్యాల అభివృద్ధి కోసమే
### -జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 4 :** తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యేనేనని, తన ఆరాటం, పోరాటం జగిత్యాల అభివృద్ధి కోసమేనని, జగిత్యాలను అభివృద్ధి చేసి తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను పార్టీ ఫిరాయించినట్లు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ కు ఫిర్యాదు చేస్తే ఆయన విచారణ జరిపి తాను పార్టీ మారినట్లు ఆధారాలు లేవని, తాను బిఆర్ఎస్లోనే కొనసాగుతున్నానని అఫిడవిట్ సమర్పించానని, స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానన్నారు. గత మార్చి వరకు కూడా తన ఎమ్మెల్యే వేతనం నుండి బిఆర్ఎస్ఎల్పికి ప్రతి నెల రూ.5వేల విరాళాన్ని అందించానని, సీఎం రేవంత్ రెడ్డిని అభివృద్ధి విషయమై కలిస్తే బిఆర్ఎస్ నేతలు తనను సంప్రదించకుండానే తన నివాసం, ఆస్పత్రిపై దాడులకు పాల్పడ్డారని, తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యేనని, జగిత్యాల అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలసి పని చేస్తున్నానని, మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వంతో కలిసి పనిచేసే అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వంతో కలసి పని చేస్తూ జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని, జగిత్యాల పట్టణంలోని ఎక్కడ చూసిన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రూ.1కోటితో ఎల్ఎల్ గార్డెన్ వద్ద చేపట్టిన రోడ్డు పనులకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోర్టులో కేసు వేసి అడ్డుపడ్డారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో రూ.62.5కోట్ల యూఐడిఎఫ్ నిధులు మంజూరు అయ్యాయని, కాంగ్రెస్తో కలిసి పని చేస్తూ గత ప్రభుత్వాన్ని ఎప్పుడూ విమర్శించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి పని చేసి, రూ.230 కోట్లతో ఆస్పత్రిని మంజూరు చేయించానన్నారు. మెడికల్ కాలేజి రూ.41 కోట్ల పెండింగ్ బిల్లులు మంజూరు చేయించానని, ప్రస్తుతం త్వరితగతిన పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మెడికల్ కాలేజి, నర్సింగ్ కాలేజితో పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, తనను గెలిపించిన ప్రజలకు జగిత్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని, ప్రజల సహకారంతోనే తన గెలుపు సాధ్యమైందన్నారు.

## పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఐటీ పార్కు

**మొదటి పేజీ తరువాయి...**



పల్లెలను గాలికొదిలేసారు అని అన్నారు. ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారు అని ఎన్నికలు వస్తె అడ్డగోలుగా మాటలు చెప్పే పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ మరియు బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉండి పెద్దపల్లి జిల్లాకు నిధులు కేటాయించలేదని పెద్దపల్లి జిల్లాలో మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తాం అని అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా ఐటీ పార్కును మంజూరు చేస్తామని గత బి.ఆర్.ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూమ్ లను అరకొరగా కట్టి లబ్ధిదారులకు అందించలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత డబుల్ బెడ్ రూం లకు మౌలిక సదుపాయాలు కల్పించి అందించిన ఘనత మీ ఎమ్మెల్యే విజయరమణ రావు గారిదే అని అన్నారు. అలాగే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నామని అన్నారు..ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు సమాన అవకాశాలు అందాలి




సమాజం లోని అన్ని వర్గాలకు న్యాయం జరిగేల పలు అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు అమలు చేయడం తో పాటు ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సోషల్ జస్టిస్ డే సందర్భంగా ప్రభుత్వం వివిధ సామాజిక వర్గాల అభివృద్ధికి అనేక రకాల సంక్షేమ పథకాలను అమలుపరుస్తుందని తెలిపారు. మహనీయులు సూచించిన విధంగా సమసమాజ స్థాపనకు అందరు కలిసి కట్టుగా కృషి చేయాలని తెలిపారు. సమాజంలో ప్రతిఒక్కరు రాజ్యాంగ పరంగా, చట్ట పరంగా లభించే హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సామజిక న్యాయం ద్వారా సమానత్వం, సమాన అవకాశాలు మరియు గౌరవ ప్రదమైన జీవనం సాధ్యమౌతాయని తెలిపారు. అనంతరం సోషల్ జస్టిస్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, బిసి వెల్ఫేర్ అధికారి జి. సునీత, మైనార్టీ అభివృద్ధి అధికారి చిత్రు, జిల్లా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి కె. రాము, వివిధ స్థాయిల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో హకీమ్, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెట్టవద్దు

**మొదటి పేజీ తరువాయి...** పెట్టడం తగదన్నారు. గత 20 నెలల్లో జగిత్యాల శాసనసభ నియోజకవర్గానికి ఏ అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, మెడికల్ కాలేజీలు, క్రిటికల్ కేర్ కేంద్రాలు అన్ని విధానపరమైన నిర్ణయాలేనని పేర్కొన్నారు. జగిత్యాలలో బ్లడ్ బ్యాంక్ లేకపోవడంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయించామని, నేటికి వందలాది నిరు పేదలకు అది ఉపయోగపడుతోందన్నారు. గత ప్రభుత్వ నిధులను ఖర్చు చేయకుండా తిరిగి తెచ్చినట్లు చెప్పుకోవడం సరికాదన్నారు. గౌరీ శంకర్ ఇన్ఫ్రా కంపెనీకి కాంట్రాక్టుల విషయంలో భారీ లాభాలు ఎలా వచ్చాయో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కార్యకర్తలే కారణమని, ఆ ఫలాలు వారికే దక్కాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బీసీ మహిళలకు కేటాయించిన సీటు వారికే దక్కేలా కృషి చేశానన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాలలో అంగడి చిట్టి రద్దు చేయించామని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో 25 కోట్ల నిధులతో ఫిల్టర్ బెడ్, ఇంటింటికి నల్లా నీరు అందించామని గుర్తు చేశారు.గత మున్సిపాలిటీలో కమిషనర్ల బదిలీలు, అవినీతి ఆరోపణలే మీ పాలనకు నిదర్శనమన్నారు. యావర్ రోడ్ విస్తరణ, బైపాస్ రోడ్ మరమ్మతులు ఎందుకు జరగలేదో చెప్పాలన్నారు. పదేళ్లు పోరాడిన కార్యకర్తలను పక్కన పెట్టి అధికారం చెలాయించవద్దని హెచ్చరించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, మార్పుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెట్టవద్దని, ఇకనైనా పక్కింటికి కన్నం వేయే బుద్ధి మానుకోవాలని జీవన్ రెడ్డి తెలిపారు.

# ధర్మపురి శ్రీలక్ష్మి నర్సింహాస్వామికి...

**మొదటి పేజీ తరువాయి...**
రెండు ఏళ్లగా అనే అభివృద్ధి సంక్షేమ పథకాలకు శ్రీకారం చూట్టడం జరిగిందని మంత్రి తెలిపారు. పట్టణంలో 695 మంది కొత్తగా రేషన్ కార్డులు మంజూరి ఇవ్వడం జరిగింది. పట్టణంలోని 154 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేయడం జరిగిదని ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇళ్లకు రూ.7 కోట్ల 70 లక్షలు చెల్లించామని మంత్రి తెలిపారు.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 327 మందికి రూ.93 కోట్ల 75వేలు అందజేశామని కళ్యాణ లక్ష్మి పథకం ద్వార 206 పేదలకు రూ.2 కోట్ల 6లక్షల 23వేలు అందజేశామని మంత్రి వివరించారు. గృహ జ్యోతి పథకం ద్వార 2,783 మంది లబ్దిదారులకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందజేస్తున్నమని తెలిపారు. పట్టణంలో 542మంది రైతులకు రూ.4 కోట్ల 2లక్షల 58 వేల రుణ మాఫీ చేశామని అన్నారు. 15కుల సంఘాలకు కోటి 85లక్షలతో కమ్యూనిటి హాల్స్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. అలాగే టీఎస్ఐడీసీ మరియు రూరల్ డెవలప్మెంట్, స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ మరియు సీఎస్ఆర్ నిధులతో పట్టణ ప్రజలకు మౌళిక వసతులు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. వచ్చ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మోజార్టీతో గెలిచించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.

# 20వ వార్డులో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి పూల లక్ష్మణ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 04 :** సిరిసిల్ల మున్సిపాలిటీ 20 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇప్పపుల లక్ష్మణ్ బిఆర్ఎస్ బిజెపి పార్టీ అభ్యర్థుల కంటే ప్రచారంలో దూసుకుపోతున్నారు. వార్డులో చిన్న పెద్ద తేడా లేకుండా ఎవరు కనిపించినా ఆప్యాయంగా అన్న తమ్ముడు చెల్లి అక్క అమ్మ బాపు అంటూ పలువురిని పలకరించే మంచి మనిషి లక్ష్మణ్ ఇంటింటికి వెళ్లి చేతు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడంలో ప్రత్యర్థి అభ్యర్థుల కంటే ముందు వరుసలో ప్రచారంలో ఉన్నారు, లక్ష్మణ్ పట్ల ఓటర్ల రిసీవ్ కూడా అదేవిధంగా ఉంది. అవార్డులోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బృందం ఎన్నికల విస్తృత ప్రచారం చేస్తుండగా మరోవైపు ఎల్లారెడ్డిపేట సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల బృందం లక్ష్మణ్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తుంది,

# కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించండి..

**-మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే పై చేయి..**
**-పెద్దపల్లి పట్టణాన్ని అగ్రగామిగా నిలుపుతాం..**
**-అధికార పార్టీకి ఓటేయండి..**
**-కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీది..**
**-అభివృద్ధి చేసే బాధ్యత నాది..**
**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 4:** పెద్దపల్లి పట్టణాన్ని అగ్రగామికగ నిలబెట్టే బాధ్యత నాదే అని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుట్ల విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని 28వ వార్డు సుభాష్ నగర్లో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి తూముల లత సుభాష్ రావు, 27వ వార్డు ఉనుకొండ సరస్వతి, 6వ వార్డు కట్ట పద్మావతి నరేంద్ర చారి మరియు 7వ వార్డు భూంనగర్లో ఈర్ల స్వరూప సురేందర్ గార్లకు మద్దతుగా మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిర్వహించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ.. పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించండి అని ప్రజలను కోరారు. పెద్దపల్లి పట్టణంలో అన్ని వార్డుల్లో అన్ని రకాల వసతులను కల్పిస్తూ అభివృద్ధి మరియు సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, జీరో వడ్డీ రుణాలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, ఉచిత సన్న బియ్యం పంపిణీ మరియు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లులా దూసుకుపోతోందని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో పేదలకు మరియు రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. ఎన్నికలు రాగానే బి.ఆర్.ఎస్ మరియు బీజేపీ పార్టీల వారు ఓట్ల కోసం తిరుగుతారని వారి మాయమాటలకు ప్రజలు ఎవరూ మోసపోవద్దని కోరారు. ఓట్ల సమయంలో వచ్చే బి.ఆర్.ఎస్ & బీజేపీ పార్టీల వారిని ప్రజలు తరిమికొడతారని అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులో కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించి కౌన్సిల్ కు పంపిస్తే అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని తెలిపారు. ఈ నెల ఫిబ్రవరి 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని ఆదరించమని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు వార్డుల ప్రజలు, పేద సంఖ్యలో మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి

**నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు విలేఖరి, కరీంనగర్, ఫిబ్రవరి 4:** గుమ్లాపూర్ లో గురువారం జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కరీంనగర్ నియోజక వర్గ పరిధిలోని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియో జకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. బుధవారం రాజేంద్ర రావు మీడియాతో మాట్లాడుతూ కార్పొరే షన్ ఎన్నికలను పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ముఖ్యమంత్రి హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ మండలంలోని 14 గ్రామాలు, కొత్తపల్లి మండలంలోని ఆరు గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ప్రజలు వేలాదిగా బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. సుమారు ప్రతి గ్రామం నుంచి 700 మందిని తర లించేందుకు కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని సూచించారు. కార్లు ద్విచక్ర వాహనాలు డీసీఎంలు ఇతర వాహనాల ద్వారా గురువారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు గుమ్లాపూర్ చేరుకోవాలని రాజేందర్రావు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనను కాంగ్రెస్ నాయకులు సర్పం చులు సీనియర్ నాయకులు ప్రతిష్టాత్మ కంగా తీసుకొని ప్రజలను కార్యకర్తలను పెద్ద సంఖ్యలో తరలించే ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. కార్పొరేషన్ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి గు మ్లాపూర్ రావడం శుభసూచికమని రాష్ట్రంలో చేపడుతున్న బృహత్తర కార్యక్రమాలపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తా రని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని విని గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యవం తులను చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు నాయకులు సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు ప్రత్యేక ప్రణా ళికతో ముందుకు సాగాలని రాజేంద ర్రావు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే డా.సంజయ్ ప్రజలను మోసం చేస్తున్నారు

**-బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు ఎమ్మెల్యే కృషి చేయాలి.**
**-ఎమ్మెల్యే వైఖరి చూస్తుంటే బాధ కలుగుతుంది.**
**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 4 :** జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ ప్రజలను మోసం చేస్తున్నారని, తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యే అని చెప్పుకుం టున్న డా.సంజయ్ బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని, ఎమ్మెల్యే వైఖరి చూస్తుంటే బాధ కలుగుతుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ తో కలసి మాట్లా డుతూ మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో సైతం బిసిలకు ఎక్కువ శాతం అవకాశం కల్పించామని పేర్కొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ వైఖరి చూస్తుంటే బాధ కలుగుతుందని, ఒక్క రోజు కాంగ్రెస్ పార్టీ అని, మరొక్క రోజు బిఆర్ఎస్ పార్టీ అని మాట్లాడుతూ ప్రజ లను ఆయన మోసం చేస్తున్నారని, డా.సంజయ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే కాంగ్రెస్ బి-ఫాం పొందిన అభ్యర్థులకు మద్దతుగా ఏలా ప్రచారం చేస్తారని ప్రశ్నించారు. తాను బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే డా.సంజయ్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపుకు ప్రచారం చేయా లన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో లబ్ది పొందడానికే ఎమ్మెల్యే డా.సంజయ్ తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యే అని చెప్పు కుంటున్నారని, సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు స్పీకర్ నడుస్తూ రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే డా.సంజయ్ బిఆర్ఎస్లోనే కొనసాగితే బిఆర్ఎస్ కార్యాలయానికి వస్తే గులాబీ కండువా కప్పుతామని, బిఆ ర్ఎస్ ప్రచార రథం తిరుగుతూ బిఆర్ ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయాలన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులు గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి బిఆర్ఎస్ గెలుపుకు పాటుపడాలని సూచించారు.

## మహిళకు ఆపరేషన్ విజయవంతం చేసిన డాక్టర్లు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 4:** గోదావరిఖని పట్టణానికి చెందిన ఇద్దరు మహిళలకు గత కొంత కాలంగా కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రాగా అన్ని రకాల పరీక్షలు చేసుకోగా ఇద్దరికీ గాల్ బ్లాడర్ లో స్టోన్ ఉంది అని నిర్ధారణ అయింది. వీరిద్దరికీ బుధవారం వైద్యులు అన్ని రకాల పరీక్షలు చేసి అధునాతన పద్ధతిలో డా. అమర సింహ్ రెడ్డి, లాప్రోస్కోప్ సర్జన్ తో లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి సర్జరీ లో పాల్గొన్న వైద్యుల బృందం డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రామం మరియు డాక్టర్ భవాని. ఈ రెండు సర్జరీలు చేసిన వైద్య బృందాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు

## మల్లికార్జున స్వామి అగ్నిగుండాలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (04):** జగిత్యాల జిల్లా ఇబ్ర హింపట్నం మండలం లోని కేశాపుర్, కోజనకొత్తూర్ గ్రామలలో బుధవారం తెల్లవారు జామున మల్లికార్జున స్వామి అగ్నిగుండాలను అగ్గోల సమక్షంలో ఘణంగ జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అగ్నిగుండాలు దాటీ ప్రత్యేక పుజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ లు చల్ల రక్షిత పురు షోతం, భోనగిరి స్వాతి భుమేశ్, నాయకులు దాసరి పోశెట్టి,ఉపసర్పంచ్ బజన్నోల శ్రీధర్,మీరా నాగార్జున, కలిగేటీ బోర్రన్న,కుడ సంజివ్, మల్లెష్,రాజేశ్వర్,శ్రీనివాస్,నాగేష్,రాము,మనోజ్, అనంత్,మధు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంఘ భవన నిర్మాణం కోసం పుర్తి సహకారం

**-ఇబ్రహీంపట్నం తహశీల్దార్ వరప్రసాద్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం పిబ్రవరి (04):**
మహిళ సంఘ భవన నిర్మాణం కోసం పుర్తి సహకారం అందిస్తామని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల తహశీల్దార్ వరప్రసాద్ అన్నారు. బుధవారం మండలం లోని ఫకిర్ కోండాపుర్ గ్రామంలో ఎంపిడివో సిహెచ్ గణేష్,ఎపియం శంకర్, సర్పంచ్ తోట రమేష్ తో కలిసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మహిళల సంఘ భవనం కోసం భూమి పూజకార్యక్రమం నిర్వహించారు. భవనానికి రుపాయలు 10 లక్షల నిధులు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరి అయినట్లు, మంజూరికి కృషి చేసిన ఎంపీడీవో కు కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంటి పుష్ప,పిఆర్ ఎఇ అభినవ్ కుమార్,సిసి రాజేంధర్,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్,విఓఎ శ్రావణి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి సీఎం కప్ పోటీలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (04):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ ప్రారంభమైన సీఎం కప్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. కార్యక్రమంలో సీఎం కప్ చైర్మన్ ఎంపీడీవో బండారి మధు క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 5 న కోరుట్ల కాలేజీ గ్రౌండ్లో జరిగే కాన్స్టెన్సీ లెవెల్ సీఎం కప్ పోటీలు పిబ్రవరి 05.న ఖో ఖో, కబడ్డీ 06 వాలీబాల్ ,అథ్లెటిక్స్ 07 న చెస్, బ్యాట్మెంటన్, యోగ పోటీలు జరుగుతాయని ఎంఈఓ మధు తెలియజేశారు.విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా కావాలంటే ఆటలు ఆడుతూ చదువులో రాణించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్స్ మాడరాజు, డాకూరి రవి, అనిత, అనూష మరియు ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ సాయిల్ హెల్త్ కార్డ్ అవగాహన



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (04):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ,9 వ తరగతి చదువుతున్న విద్యార్థులకి మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ బుధవారం స్కూల్ సాయిల్ హెల్త్ కార్డ్ కార్యక్రమం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుస్థిరమైన వ్యవసాయం కోసం నేల ఆరోగ్యానికి గల ప్రాముఖ్యత పట్ల పాఠశాల విద్యార్థులలో అవగాహన కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమంలో జిల్లాలోని ఐదు పాఠశాలలో జడ్.పి.హెచ్.ఎస్ ఇబ్రహీంపట్నం పాఠశాల ఎన్నికైనట్లు ఎఓ తెలిపారు. విద్యార్థులకి నేలలో వివిధ పోషకాలు వాటి ఉపయోగం గురించి, రైతు స్థాయి లో మట్టి నమూనా సేకరణ విధానం, మట్టి నమూనా సేకరణ విధానంలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరంగా విధ్యర్థులు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల ఏఈఓ వినోద్ ,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది చెక్కు అందజేత



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 4.** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాశిగాం గ్రామంలో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి ఆదేశాలమేరకు బుధ వారం ఆసుపత్రి ఖర్చుల కోసం మంజూరైన సీఎం సహాయనిది చెక్కులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారుకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో బరుపటి జనార్ధన్,నరేష్ మహేష్, బుచ్చయ్య, చంద్రయ్య, సత్తయ్య,లు పాల్గొన్నారు.

# ముస్లిం కబ్రాస్తాన్‌కు విద్యుత్ ఏర్పాటు చేయాలి

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ (రామగిరి) ఫిబ్రవరి 4.** రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సమస్యలపై ఆర్ జి-3 జీఎం సుంకరి మధుసూదన్ కి వినతి పత్రాన్ని పన్నూరు సర్పంచ్ చిందం మహేష్ పటేల్ అందజేశారు .సందర్భంగా సింగరేణి ప్రభావిత గ్రామమైన పన్నూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో జేఎన్టీయూ కాలేజ్ వెనుక భాగంలో ఉన్న ముస్లిం (కబ్రాస్తాన్) స్మశాన వాటికలో



విద్యుత్ సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం జీఎం దృష్టికి తీసుకు వచ్చారు.ముఖ్యంగా రాత్రి వేళ అంత్యక్రియలు నిర్వహించేందుకు సరైన వెలుతురు లేక ఇబ్బందులు పడుతున్నారని, వివరించారు.అందువల్ల సింగరేణి కరెంట్ లైన్ నుంచి మూడు (3) విద్యుత్ కరెంటు పోల్ ఏర్పాటు చేసి, అవసరమైన విద్యుత్ దీపాలు ఏరా ్పటు చేయాలని కోరారు.ఈ సమస్య పరిష్కారంతో రాత్రి సమయాల్లో అంత్యక్రియలు నిర్వహించడానికి ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, అయన పేర్కొన్నారు.

# జిల్లా అధ్యక్షులు మహమ్మద్ సలావుద్దీ జనరల్ సెక్రెటరీ విష్ణు ఏకగ్రీవంగా ఎన్నిక

**చురకలు విలేఖరి, కరీంనగర్, ఫిబ్రవరి, 04:** కరీంనగర్ ఉమ్మడి జిల్లాల కరీంనగర్ పెద్దపల్లి సిరిసిల్ల జగిత్యాల్ జిల్లాలకు చెందిన వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా మహమ్మద్ సలావుద్దీన్ జనరల్ సెక్రెటరీ విష్ణు వీరి యొక్క ఎన్నికలకు సభాధ్యక్షులుగా టీసీ టీఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో గతంలో 10 సంవత్సరాలుగా జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన జి బిక్షపతి ఏ సి టి ఓ నుండి డి సి టి ఓ ప్రమోషన్ పొందినందుకు జిల్లా అధ్యక్షులు పోస్టు ఖాళీ అవటం వలన గతంలో జరిగిన ఎన్నికల



సందర్భంగా ఎన్నికైన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి వారి అందరి అభిప్రాయాలను సేకరించి ఏకగ్రీవంగా వీరిద్దరిని గతంలో జరిగిన ఎన్నికల సందర్భంగా జనరల్ సెక్రటరీగా ఉన్న మహమ్మద్ సలావుద్దీన్ అధ్యక్షునిగా ఉపాధ్యక్షులుగా ఉన్న విష్ణు ను జనరల్ సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం టిసిటిఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘాన్ని బలోపేతం చేయవలసిన బాధ్యత మీపై ఉందని తెలియజేస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వాణిజ్య పన్నుల శాఖలో ఏ సి టి ఓ సీనియర్ అసిస్టెంట్ కంప్యూటర్ ఆపరేటర్స్ జూనియర్ అసిస్టెంట్ లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించటంలో సంఘం ముందు వరసలో ఉండాలని ఉద్యోగులకు ఏదైనా ఇబ్బందులు ఎదురైనప్పుడు ఆ సమస్యలను జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యల పరిష్కారం కొరకు టి సి టి ఎన్జీవోస్ సంఘం కృషి చేయాలని టిసిటిఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమం లో సంఘ నాయకులు ఎన్ వి రమేష్ మొహమ్మద్ అబ్దుల్ భారీ ఏ అనిల్ కుమార్ ప్రవీణ్ రెడ్డి శ్రీనివాస్ సునీత అనిత కృష్ణవేణి వనజ శంకర్ ఇలియాస్ జి బిక్షపతి జగన్ మోహన్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బహుజన్ సమాజ్ పార్టీ లో జినుక రవి చేరిక

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 4.:** మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన జినుక రవి బిఎస్పీలో చేరిక బహుజన్ సమాజ్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పూలే అంబేడ్కర్ కాన్సీరామ్ ఆలోచన విధానాన్ని అర్థం చేసుకొని బహుజన్ సమాజ్ పార్టీలో చేరడం జరిగినది వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంథనినియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవికుమార్ .

## బీసీ స్వతంత్ర అభ్యర్థులను గెలిపించుకోవాలి.. దొగ్గలి శ్రీధర్



**చురకలు విలేఖరి కరీంనగర్, ఫిబ్రవరి, 04:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నికార్స్ అయినా కేడర్ కు బీసీలకు మొండి చెయ్యి చూపించారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ అన్నారు. ఈరోజు భాగ్యనగర్ లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ నికార్స్ అయిన కేడర్ కు మొండి చెయ్యి , అంగ బలం అర్థ బలానికే పార్టీల రెడ్ కార్పెట్ రాజకీయం రంగు మారింది. ప్రజాస్వామ్యం పైసా సౌమ్యంగా రూపాంతరం చెందింది. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నగారా మోగంగానే గల్లీలో రాజకీయ చదరంగం మొదలైంది . సిట్టింగ్ ఉన్న కార్పోరేటర్ లను మరచి నిన్న మొన్న వచ్చి పార్టీలో జాయిన్ అయిన వారికి పట్టం కట్టడం భావ్యమా.. కానీ ఈ ఆటలో గెలుపు గుర్రాలుగా భావిస్తున్న వారు ప్రజా సేవకులు కాదు కేవలం ధనవంతుల ఏళ్ల తరబడి పార్టీ జెండాను గుండెలకు హత్తుకొని ప్రత్యర్థుల దాడుల ఎదుర్కొని కేసుల పాలైన సామాన్య కార్యకర్తల కు ఈ ఎన్నికల్లో చుక్కెదురైంది ప్రధాన పార్టీల అన్ని సిద్ధాంతాలను అటుకెక్కించింది. అయినా పట్టువిడవ కుండ అభ్యర్థులు స్వతంత్రంగా పోటీ చేస్తున్నారు.. ఈ అభ్యర్థులను ధన బలంతో కాకుండా గెలుపే ధీమతో ఉన్న అభ్యర్థులను కరీంనగర్ ప్రజలు గెలుపే తీర్పుగా ఓటు రూపంలో గెలిపించి ప్రధాన పార్టీలకు బుద్ధి చెప్పాలని స్వతంత్ర అభ్యర్థులకు పట్టం కట్టి రాజకీయ చరిత్రలోనే లిఖితపూర్వక అధ్యాయం కావాలని వారు పిలుపునిచ్చారు..

## స్టార్ స్టార్ పెర్ఫార్మర్ అవార్డు ప్రధానం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 4.** పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచనల మేరకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి ప్రతినెల వారి పనితీరు ఆధారంగా స్టార్ పెర్ఫార్మర్ అవార్డు ఇవ్వడం జరుగుతుంది. ఫిబ్రవరి నెలకు గాను డాక్టర్ సాయి భవాని మరియు లాబ్ టెక్నిషియన్ పి. అజయ్ లకు వారి వారి విభాగంలో ప్రత్యేక ప్రతిభ కనబర్చినందుకు గాను వీరిద్దరికీ ఈ నెలకు గాను స్టార్ పెర్ఫార్మర్ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్, డా. విజయ్ కుమార్, ఆర్ ఎం ఓ, జమున నర్సింగ్ సూపరింటెండెంట్ మరియు మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను అప్పగించిన బ్లూ కోట్ పోలీసులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట పిబ్రవరి 04 :** ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన దీటి నరసయ్య అనునతుడు తన మొబైల్ ఫోన్ పోగా, ఇట్టి ఫోన్ గురించి పోలీస్ స్టేషన్కు రాగా అట్టి మొబైల్ ఫోను ను టెక్నికల్ సహాయంతో సెల్ఫోన్ లొకేషన్ ట్రేస్ చేసి అక్కడికి వెళ్లి బ్లూ కోట్ కానిస్టేబుల్ సాయి విహార్, హోంగార్డు శంకరులు అక్క పెల్లి శివారులో గుర్తించి బాధితుడికి అప్పగించినారు. బాధితుడు వారికి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్సై గారు మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నట్లయితే నేరుగా పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కోరారు.

# ఆడపిల్లలను సిఎం రేవంత్ రెడ్డి పెద్దన్నలా ఆదుకుంటున్నాడు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 04 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాదు వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 135 లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను తహసీల్దార్ సుజాతమార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేర బేగంగౌస్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దోమ్మాటి నర్సయ్య , కిష్టునాయక్ తండా సర్పంచ్,బాకూర్ పల్లి తండా సర్పంచ్ హారిదాస్ నగర్సర్పంచ్‌లతో కలిసి బుదవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దోమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ మహిళలను లక్షాధికారులను చేయడమే సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు,పెట్రోల్ బంకులు సూపర్ మార్కెట్లు,వరి ధాన్యం



కొనుగోలు కేంద్రాలు మహిళల ద్వారానే నిర్వహిస్తున్నట్లు వడ్డీ లేని రుణాలిచ్చి మహిళలను అభివృద్ధి పరచాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ,బిఆర్ఎస్ బిజే పి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారు



లు సీఎం రేవంత్ రెడ్డికి సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండు రాంరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి వివిధ గ్రామాల ఉపసర్పంచులు వార్డు సభ్యులు కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# నిరుపేద కుటుంబానికి లైన్స్ క్లబ్ సభ్యుల ఆర్థిక సహాయం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 04 :** ఎల్లారెడ్డిపేట మండలం హరిజాన్ నగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఎల్లారెడ్డిపేట లైన్స్ క్లబ్ సభ్యులు 11,500 రూపాయలు ఇండియన్ ఓవర్సీస్ ఎల్లారెడ్డిపేట బ్యాంకు లో బుధవారం ఫిక్స్ డిపాజిట్ చేసి అట్టి పత్రాన్ని అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.హరిదాస్ నగర్ గ్రామానికి చెందిన తౌటి మల్లేశం అనారోగ్యంతో ఇటీవల మరణించారు దీంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది, ఆ నిరుపేద కుటుంబానికి ఉండనికి



ఇల్లు లేదు గుంటెడు జాగలేదు.ఆ నిరుపేద కుటుంబాన్ని అతని భార్య దేవలక్ష్మి కూలి పని చేసి కుటుంబాన్ని పోషిస్తుంది.దేవలక్ష్మి కి ఇద్దరు ఆడపిల్లలు పెద్దమ్మాయి దివ్యకు అప్పుచేసి పెళ్లి చేసింది.చిన్న కూతురు కీర్తన ను సిద్దిపేటలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదివిస్తుంది.ఆ కుటుంబ దీన పరిస్థితిని సర్పంచ్ సిర్రం నాగరాజు యాదవ్ లైన్స్ ఎల్లారెడ్డిపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు కొలనూరి శంకర్‌కు తెలుపగా శంకర్‌తో పాటు లైన్స్ క్లబ్బు సభ్యులు నంది కిషన్ రావుల లింగారెడ్డి సద్ది లక్ష్మారెడ్డి ముత్యంరెడ్డి మెండే శ్రీనివాస్ యాదవ్ గుగ్రల రాజిరెడ్డి వంగ శ్రీకాంత్ రెడ్డి బందారపు లక్ష్మారెడ్డి,సిర్రం నాగరాజు యాదవ్, మెకానిక్ సాంబయ్య రావుల మల్లారెడ్డి, లు11500 నగదును ఐఓబి బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి అట్టిపత్రాన్ని కీర్తన కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగ మల్లారెడ్డి, బండారి బాల్ రెడ్డి, కస్తూరి ప్రవీణ్ రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## 25వ వార్డులో మంచికట్ల ప్రశాంతి జోరు



### -బిజెపి అభ్యర్థిగా దూసుకుపోతున్న ప్రశాంతి

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 4 :** హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో బిజెపి అభ్యర్థి కొండ (మంచికట్ల) ప్రశాంతి (వైష్ణవి) ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు. మంచికట్ల ప్రశాంతి భర్త మురళికి స్థానికంగా మంచి పేరుంది. గతంలో ఆయన పోటీ చేసి ఓటమి చెందారు. తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలంటూ ఆయన చేస్తున్న ప్రచారం ఓటర్లను కదిలించే వేస్తోంది. పలువురు రాజకీయాలకు కచ్చితంగా ప్రశాంతికి మద్దతిస్తున్నట్లు తెలుస్తోంది. తాను విద్యావంతురాలని ఒకసారి అవకాశం ఇస్తే వార్డును అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తానని, అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ప్రశాంతి గెలుపు బాటలో ఉన్నట్టుగా ప్రచారం జరుగుతోంది. వార్డులో అత్యధికంగా ఉన్న బీసీ ఓటర్లు, అలాగే ఓసి ఓటర్లు ఆమెకు మద్దతు ఇస్తున్నట్టు తెలుస్తుంది. పట్టణాల్లో బిజెపి గెలిచే ముఖ్యమైన సీట్లలో విద్యానగర్ కు చెందిన 25 వ వార్డు కూడా ఉన్నట్లు ప్రచారం జోరు అందుకుంది.

## బహుజనుల రాజ్యాధికారమే మా లక్ష్యం




### - ధర్మ సమాజ్ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి చిలువేరు శ్రీకాంత్

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 4 :** బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి రాజ్యాధికారమే లక్ష్యంగా పెట్టుకుని ధర్మసమాజ్ పార్టీ పనిచేస్తుం దని ఆ పార్టీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి చిలువేరు శ్రీకాంత్ తెలిపారు. బుధ వారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బిజెపి,టిఆర్ఎస్ అగ్రవర్ణాలకు చెందిన పార్టీ లేనని, అగ్రవర్ణాల పార్టీల పాలనలో బహుజనలు రాజకీయంగా ఆర్థికంగా వెనుక పడ్డారని ఆయన పేర్కొన్నారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్ గత 15 సంవత్సరాలుగా చేస్తున్న పోరాటాల ఫలితం గానే తెలంగాణలో బహుజనులు రాజ్యాధికారం వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని 16వ వార్డులో తమ పార్టీ అభ్యర్థిగా మాటూరి మౌనికను బరిలో నిలిపామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి మాటూరి మౌనిక, మహమ్మద్ మునవర్, రవి, చంద్రశేఖర్, సందీప్, పరశురాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా

# శ్రీ మదేలేశ్వర స్వామి కళ్యాణం





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 04 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ మదేలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం కన్నుల పండుగగా జరిగింది.గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ రాచర్ల హనుమాన్లశర్మ,సురేష్‌శర్మల ఆధ్వర్యంలో పంచామృత అభిషేకంహోమం శ్రీమదేలేశ్వరస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం మహిళలు భక్తిశ్రద్ధలతో మొక్కలు చెల్లించుకున్నారు. కళ్యాణ మహోత్సవంలో సర్పంచ్‌ల పోరం మండల అధ్యక్షులు దోమ్మాటీ నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్దిలక్ష్మారెడ్డి,శ్రీలక్ష్మీ కేశవ పెరుమల్ల స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు పారిపెల్లి రామిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్,ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రామిరెడ్డి,సర్పంచ్ సిర్రం నాగరాజు యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి నందికిషన్ కదిరే శ్రీనివాస్ గౌడ్‌శ్రీనివాస్ యాదవ్ అన్నవేని రవియాదవ్ ముత్యం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రవి తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుచున్నారు. ఈ సందర్భంగా అన్నప్రసాదం కార్యక్రమం జరిగింది.

# ప్రజా పాలనలో దరఖాస్తు పెట్టుకున్నాక ఆరు నెలలలోపే మూడు చక్రాల స్కూటీ

### -మంజూరు చేసి నందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 04 :** గత ప్రభుత్వంలో పలుమార్లు మూడు చక్రాల వాహనం కావాలని పలుమార్లు దరఖాస్తు పెట్టుకున్న ఇవ్వలేదని ఎల్లారెడ్డి పేట మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన అంగ వికలాంగుడు మెడిశెట్టి రాజశేఖర్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా పాలనలో దరఖాస్తు పెట్టుకున్నాక ఆరు నెలల లోపే మూడుచక్రాల స్కూటీని తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందజేసిందని అందుకు సీఎం రేవంత్ రెడ్డికి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు ప్రభుత్వ విఫ్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌కు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాజశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

### దళిత మహిళ సర్పంచ్‌కు అవమానంపై

# రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఫిర్యాదు

### -పోలీసు అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 04 :** వీణవంక గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలు తెలంగాణ సమాజాన్ని తీవ్రంగా కలచి వేశాయి.వీణవంక గ్రామ సర్పంచ్‌గా ప్రజల చేత ఎన్నికైన దాసారపు సరోజన (ఎస్సీ మహిళ) శ్రీ సమ్మక్కసారలమ్మ తల్లుల దర్శనం కోసం భక్తిశ్రద్ధలతో ఆలయానికి వెళ్లిన సందర్భంలో,ఆమెను మొక్కులు చెల్లించకుండా అడ్డుకోవడం, అవమానకరంగా ప్రవర్తించడం అత్యంత దురదృష్టకరమైన ఘటన.అధికారులు అధికార దుర్వినియోగం చేయడంపై ఒక దళిత మహిళ గౌరవానికి భంగం కలిగిందని,రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ హక్కుల ఉల్లంఘన చేయడమే అని పేర్కొన్నారు.ఇలాంటి ఘటనలు దళితుల హక్కులను కాపాడాల్సిన రాజ్యాంగ ఆత్మకు పూర్తిగా విరుద్ధం అని అన్నారు.ప్రత్యేకంగా,ప్రజల చేత ఎన్నికైన ఒక ఎస్సీ మహిళ ప్రజా ప్రతినిధిని ఆలయ దర్శనం చేయకుండా పోలీసులు అధికారులు హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ. ఇతర పోలీసు అధికారులు మమల్ని అడ్డుకోవడం తీవ్రమైన అన్యాయంగా భావించాలనీ కోరారు.ఈ నేపథ్యంలో మేము ఎస్సీ హక్కుల కోసం పోరాడే సంఘాల ప్రతినిధులుగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కి ఈ ఘటనపై బాధ్యులైన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సంఘటనపై స్వతంత్ర, నిష్పక్షపాత విచారణ చేపట్టాలి. బాధ్యులైన అధికారులు, వ్యక్తులు ఎవరైనా సరే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో వీణవంక సర్పంచ్ తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు నీల శ్రీకాంత్, ఎండి హసీనా, సజ్జు పాష,సమీల ప్రశాంతి, భోగం అనిల్,రెడ్డి రాజుల కళ్యాణి బిక్షపతి, దాసారపు కొమురయ్య,మోటం రాజు, వోరేం అనూష అవినాష్,మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ వోరేం భానుచందర్, వోరేం మధు,దాసారపు రాధాకృష్ణ దాసారపు కృష్ణ చైతన్యలతో పాటు గ్రామస్తులు ఉన్నారు.

# సుందిల్ల గ్రామంలో ఉచిత మెగా పశు వైద్య శిబిరం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగిరి) ఫిబ్రవరి 04 :** మంథని నియోజక వర్గంలోని రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో పశువైద్య విశ్వ విద్యాలయం,పశు వైద్య కళాశాల హైదరాబాద్, పెద్దపల్లి జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ,గోపాల మిత్ర ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,ఉపసర్పంచ్ జనగామ సదానందం,ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు ఈగ శ్రీజ ప్రశాంత్,సదాశివ చారి, స్టాలీన్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ తాటి సమ్మయ్య గౌడ్,గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పశువుల కృత్రిమ గర్భధారణ,చూలు నిర్ధారణ, ఎదుకురాని పశువుల చికిత్స,పశు గ్రాసలపై అవగాహన,నట్టల నివారణ గోపాల మిత్ర క్యాంపు ఆధ్వర్యంలో శిబిరాన్ని నిర్వహించారు. రైతులకు ఉచిత మందులను పంపిణీ చేయడంతో పాటు రైతులు ప్రజలు కనీస అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారులు జి రమేష్,బి కళ్యాణి,రమేష్ ,నిహార్, రేవంత్‌లు పశువులకు చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేయడం




జరిగింది.గోపాల మిత్ర మార్క శ్రీనివాస్ సుందిల్ల, మల్లికార్జున్, కుమార్,విజయ్ పాల్గొన్నారు.అనంతరం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు మెంబర్లు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వైద్యాధికారులకు శాలువాలతో సత్కరించారు.

# రూ.300 వస్తాయని కూలికి తీసుకెళ్లితే కానరానిలోకాలకు

### -మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ఆందోళన



చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 4: పొట్టకూటి కోసం కూలీ పనులకు తీసుకెళితే రూ.300లు వస్తాయని ఓ తల్లి బావించి కూలీకి తీసుకెళితే కానరాని లోకాలకు వెళ్లిందంటూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోదనలు మనస్సులను కలిచివేశాయి. మంగళవారం ట్రాక్టర్ ట్రాలీ బోల్తాలో నలుగురు కూలీలు దుర్మరణం పాలై సంఘటన మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో చోటు చేసుకున్న విషయం తెలిసిందే. 16 యేళ్లున్న విద్యార్థిని బడికి పంపకుండా రూ.300లు వస్తాయని కూలీకి పంపిన నేపథ్యంలో తిరిగివస్తుండగా తిరిగిరాని లోకాలకు వెళ్లిందని తల్లి రోదనలు గ్రామంలో పలువురి కంట తడిపెట్టించాయి. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ గ్రామంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు బాదిత కుటుంబాలకు అండగా నిలిచారు. ఇరువైపులా వాహనాలు నిలిపిపోవడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించడంతో బాదిత కుటుంబాలు శాంతించారు. కాగా అదే గ్రామంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతుండగా సన్నాయి వాయిద్యాలు ఓ వైపు రోడ్డుపై బైఠాయించిన కుటుంబ సభ్యుల అర్ధనాధాలు మరో వైపు వినిపించడంతో పలువురు కంట కన్నీరు పెట్టిన తీరు కలచివేసింది.



## 34వ డివిజన్లో ఎంఐఎం అభ్యర్థి తరపున యాసర్ అర్ఫాత్ ఎన్నికల ప్రచారం



**చురకలు విలేకరి,కరీంనగర్ రూరల్ ఫిబ్రవరి 4 :** నగరంలోని 34వ డివిజన్ పరిధిలోని బొమ్మకల్ విజయనగర్ కాలనీ సలఫీ నగర్ ప్రియదర్శిని కాలనీలో 34వ డివిజన్ ఏఐఎంఐఎం పార్టీ అభ్యర్థి ఖాజ మజారుద్దీన్ తరపున కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎన్నికల పరిశీలకుడు యాసర్ అర్ఫాత్, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 34 డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వచ్చిన ఖాజా మజారుద్దీన్ పెద్ద ఎత్తున మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు మూడవ నెంబరు పతంగి గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజారుద్దీన్ దబీర్, హైదరాబాద్ ఎంఐఎం నాయకులు జుబేర్, అసగర్, హసన్, రమీజ్, నవాజ్, ఫిరోజ్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ మహిళా సమైక్య భవనానికి భూమి పూజ



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 04 :** వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామంలో బుధవారం గ్రామ మహిళా సమైక్య భవనానికి గ్రామ సర్పంచ్ కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ చేశారు.గ్రామ మహిళా సమైక్య భవన నిర్మాణానికి రూపాయలు 10 లక్షలు మంజూరు చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ గ్రామ సర్పంచ్ యాసర్ల శ్రీనివాస్,ఏపీఎం సుధాకర్ సీసీ తిరుపతి వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరానికి భారీ స్పందన



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 4 :** పశు వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. బుధవారం కమాన్‌పూర్ మండలం పెంచికలపేట గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్‌లో బాగంగా పశువైద్య విద్యాలయం పశువైద్య కళాశాల హైద్రాబాద్,జిల్లా కలెక్టరు. పెద్దపల్లి మరియు పశు సంవర్ధక శాఖ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం సర్పంచ్ పల్లె మాధవి నారాయణ విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ పశు వైద్య శిబిరంలో 405 పశువులకు చూలు నిర్ధారణ పరీక్షలు,గర్భకోశ వ్యాధి చికిత్సలు చేయడం జరిగింది. ఈ పశువైద్య శిబిరానికి ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్,పశువైద్యాధికారి డా. జె.అనిల్ కుమార్ ,పశువైద్య కళాశాల ప్రొఫెసర్లు,విద్యార్థులు,గ్రామ కార్యదర్శి, గోపాలమిత్రలు భానుచందర్,నర్సింగ్ గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# అందరూ తెలిసినోళ్లే... ఎవరికేస్తారో ఓట్లు...

**-హుజురాబాద్లో ప్రారంభమైన "స్థానిక యుద్ధం"**
**-అభ్యర్థుల్లో టెన్షన్**
**-దొరకని ఓటరు నాడి**



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

స్థానిక యుద్ధం ప్రారంభమైంది. మరో ఐదు రోజుల సమయం మాత్రమే ప్రచారానికి ఉంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో స్థానిక ఎన్నికలను పోల్చలేం. ఇక్కడ పార్టీల ప్రభావం కంటే ఎక్కువగా అభ్యర్థుల ప్రభావమే ఉంటుంది. అభ్యర్థికి ప్రజల్లో ఉన్న పేరు, డబ్బు పంపిణి కూడా ప్రభావం చూపుతాయి. హుజురాబాద్లో ఆయా వార్డుల్లో పోటీ ఆసక్తిని కలిగిస్తోంది. ఆయా వార్డుల్లో అందరూ తెలిసిన అభ్యర్థులే పోటీలో ఉన్నారు. అందరూ ప్రచారం చేస్తున్నారు. కానీ ఓటర్లు మాత్రం గుంభనంగా ఉన్నారు. మంగళవారం ఉపసంహరణల అనంతరం వార్డులవారిగా 30 వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఖరారయ్యారు. వెంటనే అభ్యర్థులు ప్రచారం కూడా ప్రారంభించారు. డోర్ టూ డోర్ ప్రచారం ఉధృతంగా చేస్తున్నారు. ఐతే ఇటు అభ్యర్థులకు, అటు ఆయా పార్టీలకు మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ప్రతిష్టాత్మకంగా మారింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బిఆర్ఎస్ తరపున, వొడితల ప్రణవ్ కాంగ్రెస్ తరపున ప్రత్యక్షంగా ప్రచార రంగంలోకి దిగారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బిజెపి తరపున వ్యూహం, ప్రచారం చేస్తున్నారు

**బలమైన అభ్యర్థులను నిలిపిన కాంగ్రెస్, బీ ఆర్ ఎస్, బి జె పి**

హుజురాబాద్లో బలమైన అభ్యర్థులను కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బి జె పి పోటాపోటీగా బరిలో నిలిపాయి. అంగబలం అర్థబలం పుష్కలంగా ఉన్న అభ్యర్థులను ఎంపిక చేసాయి. నిజానికి ఇక్కడ బి ఆర్ ఎస్ బలంగా ఉన్నప్పటికీ అధికార పార్టీ కావడంతో కాంగ్రెస్ కూడా స్పీడ్ పెంచుతోంది. క్షేత్ర స్థాయిలో క్రమంగా బలపడుతోంది. ఇప్పటికి నాలుగైదు వార్డులు బి ఆర్ ఎస్ కు అనుకూలంగా ఉండగా, నాలుగైదు కాంగ్రెస్ కు, మరో నాలుగు బి జె పీకి అనుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కొన్ని వార్డుల్లో పోటీ ఉత్కంఠను రేపుతోంది. అభ్యర్థులు డబ్బుకు ఖర్చుకు వెనకాడడం లేదు. ఎంత ప్రచారం చేసినా ఓటర్ నాడీ పసిగట్టడం అభ్యర్థులకు కష్టంగా మారింది. అందరికీ ఒకే చెప్తున్న ఓటర్లు ఎవరికి ఓటు వేస్తారనేది లక్ష డాలర్ల ప్రశ్నగా మారింది. ఓటర్ పల్స్ ను పట్టుకోవడం అభ్యర్థులకు కష్టతరంగా మారుతోంది. ముఖ్యంగా బరిలో ఉన్న తాజా మాజీ కౌన్సిలర్లకు, పాత ముఖాలకు ఓటేస్తారా? లేదా? లేక కొత్తవారికి అవకాశం ఇస్తారా? అన్న చర్చ స్థానికంగా జరుగుతోంది. పాత కౌన్సిలర్లలో మంచి పేరు ఉన్నవారికి మళ్ళీ అవకాశం లభిస్తుందన్నట్లు ప్రచారం ఉంది. కొత్తగా పోటీ చేస్తున్న వారితో పాటు, మళ్లీ బరిలో దిగిన పాత అభ్యర్థులకు, అలాగే ప్రముఖులకు గెలుస్తామా లేదా అనే టెన్షన్ పట్టుకుంది. ఎలాగైనా గెలవాలని అన్ని రకాల అస్త్ర శాస్త్రాలను అభ్యర్థులు ప్రయోగిస్తున్నారు. ఓటర్లకు మాత్రం ఎన్నికల పండగ జరగనుంది.

### నేను బిఆర్ఎస్ ఎమ్మెల్యేనే...

# నా ఆరాటం, పోరాటం జగిత్యాల అభివృద్ధి కోసమే..

**-జగిత్యాలను అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా**
**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 4 :** తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యేనేనని, తన ఆరాటం, పోరాటం జగిత్యాల అభివృద్ధి కోసమేనని, జగిత్యాలను అభివృద్ధి చేసి తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను పార్టీ ఫిరాయించినట్లు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ కు ఫిర్యాదు చేస్తే ఆయన విచారణ జరిపి తాను పార్టీ మారినట్లు ఆధారాలు లేవని, తాను బిఆర్ఎస్లోనే కొనసాగుతున్నానని అఫిడవిట్ సమర్పించానని, స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానన్నారు. గత మార్చి వరకు కూడా తన ఎమ్మెల్యే వేతనం నుండి బిఆర్ఎస్ఎల్పికి ప్రతి నెల రూ.5వేల విరాళాన్ని అందించానని, సీఎం రేవంత్ రెడ్డిని అభివృద్ధి విషయమై కలిస్తే బిఆర్ఎస్ నేతలు తనను సంప్రదించకుండానే తన నివాసం, ఆస్పత్రిపై దాడులకు పాల్పడ్డారని, తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యేనని, జగిత్యాల అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలసి పని చేస్తున్నానని, మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వంతో కలిసి పనిచేసే అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వంతో కలసి పని చేస్తూ జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని, జగిత్యాల పట్టణంలోని ఎక్కడ చూసిన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రూ.1కోటితో ఎల్ఎల్ గార్డెన్ వద్ద చేపట్టిన రోడ్డు పనులకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోర్టులో కేసు వేసి అడ్డుపడ్డారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో రూ.62.5కోట్ల యూఐడిఎఫ్ నిధులు మంజూరు అయ్యాయని, కాంగ్రెస్తో కలిసి పని చేస్తూ గత ప్రభుత్వాన్ని ఎప్పుడూ విమర్శించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి పని చేసి, రూ.230 కోట్లతో ఆస్పత్రిని మంజూరు చేయించానన్నారు. మెడికల్ కాలేజి రూ.41 కోట్ల పెండింగ్ బిల్లులు మంజూరు చేయించానని, ప్రస్తుతం త్వరితగతిన పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మెడికల్ కాలేజి, నర్సింగ్ కాలేజితో పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, తనను గెలిపించిన ప్రజలకు జగిత్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని, ప్రజల సహకారంతోనే తన గెలుపు సాధ్యమైందన్నారు.

# బీసీ స్వతంత్ర అభ్యర్థులను గెలిపించుకోవాలి : దొగ్గలి శ్రీధర్

**చురకలు విలేఖరి,కరీంనగర్, ఫిబ్రవరి, 04 :** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నికార్స్ అయినా కేడర్ కు బీసీలకు మొండి చెయ్యి చూపించారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ అన్నారు. ఈరోజు భాగ్యనగర్ లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ నికార్స్ అయిన కేడర్ కు మొండి చెయ్యి , అంగ బలం అర్థ బలానికే పార్టీల రెడ్ కార్పెట్ రాజకీయం రంగు మారింది. ప్రజాస్వామ్యం పైసా సౌమ్యంగా రూపాంతరం చెందింది. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నగారా మోగంగానే గల్లీలో రాజకీయ చదరంగం మొదలైంది . సిట్టింగ్ ఉన్న కార్పోరేటర్ లను మరచి నిన్న మొన్న వచ్చి పార్టీలో జాయిన్



అయిన వారికి పట్టం కట్టడం భావ్యమా.. కానీ ఈ ఆటలో గెలుపు గుర్రాలుగా భావిస్తున్న వారు ప్రజా సేవకులు కాదు కేవలం ధనవంతుల ఏళ్ల తరబడి పార్టీ జెండాను గుండెలకు హత్తుకొని ప్రత్యర్థుల దాడుల ఎదుర్కొని కేసుల పాలైన సామాన్య కార్యకర్తల కు ఈ ఎన్నికల్లో చుక్కెదురైంది ప్రధాన పార్టీల అన్ని సిద్ధాంతాలను అటుకెక్కించింది. అయినా పట్టువిడవ కుండ అభ్యర్థులు స్వతంత్రంగా పోటీ చేస్తున్నారు.. ఈ అభ్యర్థులను ధన బలంతో కాకుండా గెలుపే ధీమతో ఉన్న అభ్యర్థులను కరీంనగర్ ప్రజలు గెలుపే తీర్పుగా ఓటు రూపంలో గెలిపించి ప్రధాన పార్టీలకు బుద్ధి చెప్పాలని స్వతంత్ర అభ్యర్థులకు పట్టం కట్టి రాజకీయ చరిత్రలోనే లిఖితపూర్వక అధ్యాయం కావాలని వారు పిలుపునిచ్చారు..

## క్రీడల్లో రాణించిన విద్యార్థులు



**చురకలు విలేకరి,ధర్మపురి,ఫిబ్రవరి 4 :** ధర్మపురి స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం జరిగిన సీఎం కప్ 2025-26లో భాగంగా ధర్మపురి నియోజకవర్గస్థాయి క్రీడల్లో ఖోఖో విభాగంలో ధర్మపురి మైనార్టీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని పి.ప్రేమాన్విత జిల్లా స్థాయికి ఎంపికయ్యారు .ఎంపికైన విద్యార్థినిని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీరామ్భట్ల నాగసుధ,ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ జి.భారతి,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## 26వ వార్డులో లావణ్య విస్తృత ప్రచారం

**-గడప గడపకు ప్రచారం**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 4 :** హుజరాబాద్ మునిసిపల్ పరిధిలోని 26వ వార్డులో బుధవారం ప్రజలు, మద్దతు దారులు,ఓటర్ల తో కలసి ప్రచారం నిర్వహించారు. మంగళవారం బుధవారం ఆమె ప్రచారాన్ని ఉధృతంగా వార్డులో ప్రారంభించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలతో ఆమె అన్ని వీధుల్లో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలంటూ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మూడుసార్లు గెలిచి అభివృద్ధిలో, ప్రజల్లో మంచి పేరు ఉన్న లావణ్య ను మరోసారి గెలిపించాలని ప్రజలే ప్రచారం చేశారు. మరోసారి అవకాశం ఇస్తే వార్డులో మరింత గతంలో మాదిరిగా అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఆమె ఇంటింటి ప్రచారానికి మంచి స్పందన లభించింది. ఓటర్లకు నమస్కరిస్తూ ఆమె ముందుకు సాగారు. గతంలో నిత్యం అందుబాటులో ఉంటూ చేసిన అభివృద్ధి పనులను వివరించారు. గత నుండి ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రతిరోజు పారిశుద్యాన్ని సమర్థవంతంగా నిర్వహించామని, అలాగే రేషన్ కార్డులు పింఛన్లు, మంజూరుకు కృషి చేశామని, ప్రజలకు ఏ సమస్య వచ్చిన మరో ఐదేళ్లు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ గతంలో వలె పని చేస్తామని తెలిపారు. 26వ వార్డు ప్రజలు తనను ఆదరించారని, వారి ఆదరాభిమానాలు వెలకట్టలేనివని, వారి రుణం ఏమి చేసినా తెచ్చుకోలేనిదని ఆమె ఉద్వేగంగా అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వార్డులో మహిళలు యువత పెద్ద ఎత్తున లావణ్య కు సంఘీభావం ప్రకటించారు. కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు శిల రాజేంద్ర ప్రసాద్,వార్డు ప్రముఖులు సంగెం రామస్వామి, ఇనుగాల గోవర్ధన్, మూషం, సారంగపాణి, బొల్లి శ్రీనివాస్, పాల కృష్ణమూర్తి, నగునూరి సత్యనారాయణ, పత్తి రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నెస్లే సత్యం, కుడిక్యాల ప్రభాకర్, యళ్ళ రేణుక, ఇల్లందుల సంజీవ్, రపాల రాజమౌళి, ఇల్లందుల తిరుపతి, ధోని, చల్లూరి ధనలక్ష్మి, మోహన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో పార్లమెంట్కు తరలిన టిఎస్ యూటీఎఫ్ ప్రతినిధులు




**చురకలు విలేఖరి, జగిత్యాల, ఫిబ్రవరి, 04 :** ఉపాధ్యాయుల సమస్యల పరిస్కారం కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా కోసం జగిత్యాల జిల్లా నుండి టిఎస్ యూటీఫ్ బృందం బయలుదేరింది. కార్యక్రమం లో భాగంగా వారు మాట్లాడుతూ ప్రధాన సమస్యలైన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి, ఓల్డ్ పెన్షన్ పథకం అమలు చేయాలి, జాతీయ విద్యా విధానం 2020 ని పునః పరిశీలన చేయాలి,పాఠశాల వీలీనాన్ని నిలిపివేయాలని,భర్తీ అవసరం అయినా 10లక్షల ఉపాధ్యాయుల పోస్టులు చేయాలి,భోదనేతార పనులు ఆపివేయాలని,ఎస్జిటి ఉపాధ్యాయులకు ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్,అంబటి భూమేశ్వర్, కోశాధికారి ఓజ్జ శ్రీనివాస్,ఓట్ కన్వీనర్ వేముల శ్రీనివాస్,మోలుగురి నరేష్,నిసాని మహేందర్,బబ్బురి రాజేందర్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### వేములవాడ లాగా కోటిలింగాలలో

# మహాశివరాత్రి ఉత్సవాలు జరుపాలి

**-సమయపాలనతో ఆలయంలో నిత్య పూజలకు చర్యలు చేపట్టాలి**

**-ఈ ప్రాంత ప్రాశస్థం,ఉత్సవాలకు పబ్లిసిటీ కల్పించాలి**





**చురకలు,విలేఖరి,వెల్గటూర్, ఫిబ్రవరి 04 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల పవిత్ర గోదావరి తీరంలోని శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి శైవ క్షేత్రంలో శివరాత్రి ఉత్సవాలను వేములవాడ తదితర ప్రధాన ఆలయాల్లో జరిపే విదంగా మూడు రోజులపాటు జాతర ఉత్సవాలను ఘనంగానిర్వహించాలని,అలాగే ఆలయ ఉత్సవాలకు పబ్లిసిటీకి చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. ప్రధానంగా శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తారు.కాని కోటిలింగాల ఆలయంలో కేవలం శివరాత్రి రోజు మాత్రమే,గోదావరి పుణ్యస్నానాలకు వచ్చే భక్తుల స్వామి దర్శనంతోనే ఈ ఉత్సవాలకు ముగింపుపలకడం విచారకరం.రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధీనంలో ఉండి ఏళ్ళు గడుస్తున్నా ప్రధాన ఆలయాల్లో శివుడికి జరిపించే నిత్యపూజల విధానాన్ని కోటిలింగాల క్షేత్రంలో జరిపించేందు కు చర్యలు చేపట్టడానికి ఆలయ ఈ ఓ చర్యలు చేపట్టడంలేదు.నిత్యం ఎప్పుడు ఏ పూజజరుగుతుందో తెలియదు సమయపాలనలేని పూజలు చేయడం జరుగుతుంది.ప్రధాన శైవ క్షేత్రాల్లో ప్రాతః కాలం నుండి నిశిరాత్రి వరకు ఎలాగైతే నిత్యపూజలను సమయపాలన పాటిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారో, అదేవిదంగా కోటిలింగాలలో నిత్య పూజాలను సమయపాలనతో క్రమబద్దీకరించాల్సిన అవసరం ఉన్నా ఆలయ కార్యనిర్వా హణ అధికారి పట్టించుకోరు. దేవాదాయశాఖ ఆధీనంలో ఉన్న ఈ ఆలయ అభివృద్ధి పట్ల సంబంధిత అధికారులు పట్టించు కున్న పాపాన పోవడం లేదు.నిత్యం భక్తుల రద్దీ పెరుగుతు న్నా హుండీ ఆదాయం పెరగక పోవడానికి కారణం



తెలియదు ఏళ్ళతరబడి ఆలయ ఆదాయ ,వ్యయాల లెక్కాపక్కా దేవుడికే ఎరుక, అత్యంత ప్రాచీన శైవక్షేత్రంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుపక కేవలం ఆ ఒక్కరోజే ఏర్పాట్లు చేయడం విడ్డూరం. గతం ఈ ఆలయం శితిలావస్థలో ఉన్న సమయంలో మంథని వాస్తవ్యులు అమ్మవారు ఉపాసకులు రాధాకృష్ణ సిద్ధాంతి గారు కోటిలింగాల ఆలయానికి వచ్చి కొన్నేళ్ల పాటు ఇక్కడే దీక్షలో ఉంటూ ఆయన భక్తులతో ఆలయ అభివృద్ధికోసం కృషిచేసే సమయంలో శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి కళ్యాణానికి శ్రీకారం చుట్టి ప్రతియేటా వైశాఖ శుద్ధ పంచమి శంకరాచార్యుల జయంతి ముహూర్తం నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికి అదే ముహూర్థంలో స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరుగు తుంది.ఇలా కేవలం,కార్తీక పౌర్ణమి,శివరాత్రి రోజు,శంకర జయంతి రోజు స్వామి వారి కళ్యాణం జరపడం ఈ రోజుల్లో తప్ప ఆలయ బ్రహ్మోత్స వాలు జరిపే పరిస్థితిలేదు. దేశవ్యాప్తం గామహా శివరాత్రి పురస్కరించుకొని ప్రధాన ఆలయాలతోపాటు,చిన్న చిన్న గ్రామాల్లోని ఆలయాల్లో సైతం 3 నుండి5 రోజులపాటు ఘనంగా బ్రహ్మోత్సవ,జాతర ఉత్సవాలు నిర్వహి స్తారు కాని కోటిలింగాల కోటేశ్వరస్వామి ఆలయంలో మాత్రం దేవాదాయశాఖ ఆధీనంలోఉండి మహాశివరాత్రి బ్రహోత్సవాలు జరుపక పోవడం విచారకరమని భక్తులు వాపోతున్నారు. ఇదే కాకుండా ఆనవాయితీగా వస్తున్న పుష్య మాస ఆదివారం జాతరకు తిలోదకాలిచ్చారు.దేవాదాయశాఖ వేతనాలు పొందుతూ పనిచేసే సిబ్బంది, అధికారులు ఉండి ప్రధాన ఆలయాల్లో లాగ స్వామివారి కైంకర్యాలు నిర్వహించక పోవడం,ఉత్సవాలు నిర్వహించకుండా,ఆలయ అభివృద్ధి కోసం పబ్లిసిటీ చేపట్టక పోవడంలో నిర్లక్ష్యం చేయడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మొదటి నుండి ఈ ఆలయం భక్తుల విరాళాల తోనే అభివృద్ధికి నోచుకుంటుంది. ప్రస్తుతం నిత్యం భక్తుల సంఖ్య పెరిగినా హుండీద్వారా సమకూరే ఆదాయం ఎమౌతుందో ఎవ్వరికి తెలియదు.పవిత్ర గోదావరి,బోటింగ్ సౌఖర్యం,ప్రసిద్ధ శైవ క్షేత్రం,శాతవాహన చారిత్రక ప్రదేశం, ఆహ్లాదకర వాతావరణంకలిగిన ఈప్రాంత అభివృద్ధికోసం పాటు పడాల్సిన అధికారులు,ప్రజాప్రతినిధులు ఈ ప్రాంత ప్రాశస్థాన్ని చాటిచెప్పేందుకు తగు చర్యలు చేపట్టడడంలేదు. ఇప్పటికైనా మహాశివరాత్రి పురస్క రించుకొని కోటిలింగాలలో బ్రహ్మోత్స వాల జాతర ఉత్సవాల నిర్వహణతో పాటు,ఈ ప్రాంత ప్రాషస్త్యాన్ని పలు రకాల ప్రచార సాధనాలతో పబ్లిసిటీ చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. ముఖ్యంగా ఈ ఆలయ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఆలయ నిర్వహణ లోపాలు,పలు సమస్యల పరిష్కారానికి దేవాదాయశాఖ ఉన్నతాధికారులతో స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర సాఘీక సంక్షేమ శాఖ మంత్రి సమీక్ష జరిపి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### సైకత శిల్ప ప్రతిష్టారాధనకు

# ఎమ్మెల్యేకు ఆహ్వానం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 4 :** కలియుగ వెంకటేశ్వర స్వామి 20 అడుగుల సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమానికి హజరు కావాలని కోరుతూ బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. ఎం. సంజయ్ కుమార్కు నిర్వాహకులు ఉమారాణి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 5 నుండి మార్చి 5 వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నెలకొల్పే సైకత ఇసుక శిల్ప ఆరాధన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు వేముల ఉమారాణి తెలిపారు. కార్యక్రమ ప్రధాన ఆర్గనైజర్ వేముల ఉమారాణి బుధవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి 3డి సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. బీజేపీ నాయకులు కొండా లక్ష్మణ్ ఇంటికి వెల్లిన ఉమారాణి, కొండ రమాదేవి లు ఆహ్వానపత్రిక అందించి ప్రతిష్టారాధనకు రావాలని కోరారు.

# మహిళా సంఘ భవనానికి భూమి పూజ



**చురకలు విలేకరి,మెట్పల్లి, ఫిబ్రవరి 4 :** మెట్పల్లి మండల మెట్లచిట్టాపూర్ గ్రామంలో భువనేశ్వరి గ్రామైఖ్య మహిళా సంఘ భవనం మంజూరావగా బుధవారం ఎంపీడీఓ సురేష్ గ్రామస్తులతో కలిసి భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో మహేశ్వర్,ఏపీఎం అశోక్,సర్పంచ్ అరుణ గంగాధర్,ఉపసర్పంచ్ నారాయణ, కార్యదర్శి దివ్య, అశోక్,సీసీ శ్రీనివాస్,విఓఏలు అరుణ,మమత,కవిత, చంద్రకళ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎండపల్లిలో గ్రామాభివృద్ధిపై గ్రామసభ

**-అంబేద్కర్ విగ్రహం, పీహెచ్సీ స్థలం కోసం పరిశీలన**




**చురకలు విలేకరి, ఎండపల్లి, ఫిబ్రవరి 4 :** ఎండపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యల పరిష్కారంపై గ్రామ ప్రజలతో విస్తృతంగా చర్చించారు.మండల కేంద్రాన్ని మరింత మెరుగుపరిచేలా నూతనంగా ఏర్పాటు చేయనున్న డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి సంబంధించి గ్రామ పంచాయతీ సభ్యులు స్థలాన్ని పరిశీలించారు.విగ్రహ ఏర్పాటు కోసం గ్రామ సభలో వినతి పత్రాన్ని అందజేశారు.అదేవిధంగా పలు ప్రభుత్వ భవనాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్సీ) ఏర్పాటుకు అవసరమైన స్థలాలపై కూడా పరిశీలన చేపట్టినట్లు తెలిపారు.గ్రామ మౌలిక వసతులఅభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం తో ముందుకు సాగాలని సభలో నిర్ణయించారు.ఈ కార్యాక్రమం లో సర్పంచ్ మారం సునీత రెడ్డి,గ్రామ కార్యదర్శి ప్రభాకర్,వార్డు సభ్యులు,వివిధ శాఖల అధికారులు,మాజీ ప్రజా ప్రతి నిధులు,కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**-రెండవ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 4 :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి బి.సత్య ప్రసాద్ బుధవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు సమక్షంలో రెండవ రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలనే ఉద్దేశంతో ఈ రాండ మైజేషన్ చేపట్టినట్లుగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారి కె. రాము, కలెక్టరేట్ ఏవో హకీమ్, ఈడిఎం మమత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.